

పింఛన్ల సంబరం

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు జూలై ఒకటో తేదీ. పింఛన్ల విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అక్షరాల నెరవేరింది. ఇచ్చిన మాటకు కట్టుబడ్డ చంద్రబాబు తెల్లారకనే పింఛన్‌ను పేదల ముంగిట ఉంచారు. ఎమ్మెల్యేలు, అధికారులు ఒకటో తేదీన సోమవారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛను సొమ్మును అందించారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పండుగ మొదలైంది. పింఛన్ల విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, ఇతర లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. తనలో మార్పు చూస్తారంటూ పదే పదే చెప్పిన చంద్రబాబు... మార్పుతో పాటు తన మార్క్‌ను చూపించారు. పేద లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా అధికారులే వెళ్లి లబ్ధిని అందజేసేలా తన పాలనాదక్షతను మరోచాటి చాటిచెప్పారు.

నేరుగా ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసిన మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఫరూక్, ఎమ్మెల్యేలు

నంద్యాల, జూలై 1 (ఆంధ్రజ్యోతి):

పింఛను లబ్ధిదారులు మూడు నెలలుగా పడుతున్న ఇబ్బందులను టీడీపీ ప్రభుత్వం పరిష్కరించింది. వృద్ధులు, వికలాంగులు ఇక బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను ఇచ్చేందుకు ఏర్పాటు చేసింది. వలంటీరు వ్యవస్థ లేకుంటే పింఛనుదారులు ఇబ్బంది పడతారని గత వైసీపీ ప్రభుత్వం భయాందోళనలకు లోను చేయగా.. టీడీపీ ప్రభుత్వం ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా పింఛను పథకాన్ని జిల్లాలోని ప్రతి ఇంటికి తీసుకువెళ్లింది. పెంచిన పింఛనుతో పాటు ఒక్కో నెలకు రూ. వెయ్యి చొప్పున రూ.3 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు పింఛనుదారులకు అందజేసింది. ఒకేసారి అంత మొత్తంలో పింఛను అందుకునేసరికి పింఛనుదారుల ముఖాల్లో మతాబులు వెలిగాయి. జిల్లా వ్యాప్తంగా సోమవారం పింఛను పంపిణీ 91.68 శాతం పూర్తయింది. మిగిలిన కొద్ది శాతం మందికి అధికారులు రేపు పంపిణీ చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ..

పింఛను పెంచుతామని, ఇంటింటికి తీసుకువచ్చి ఇస్తామని ఎన్నికల ప్రచారంలో టీడీపీ హామీ ఇచ్చింది. దీన్ని గత సీఎం జగన్ మోహన్‌రెడ్డి నుంచి, వైసీపీ ఎమ్మెల్యేలు విమర్శించారు. పైగా టీడీపీ వల్లనే వలంటీర్లు పింఛను పంపిణీ చేయలేకపోయారని అబద్ధపు ప్రచారాలు చేశారు. అంతేకాకుండా పింఛనుదారులను మండుటెండల్లో కక్ష కొద్దీ బ్యాంకుల చుట్టూ తిప్పి, దీనికి కారణం టీడీపీ అని వ్యతిరేకత పెంచేందుకు ప్రయత్నించారు. దీనిపై అప్పట్లో టీడీపీ ఘాటుగా స్పందించింది. వలంటీర్లు లేకపోయినా సచివాలయ సిబ్బంది ద్వారా పింఛను పంపిణీ రెండు రోజుల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దకే వెళ్లి అందజేయవచ్చని చెప్పింది. ఈ మేరకు టీడీపీ ప్రభుత్వం చేసి చూపించింది. వలంటీర్ల సాయం లేకుండానే మొదటి రోజే 91.68 శాతం పింఛన్ల పంపిణీని పూర్తి చేసింది. మిగిలిన ఆ కాస్త పంపిణీ కూడా నేడు పూర్తి చేయనుంది.



చంద్రబాబు ఇచ్చే పింఛన్‌తో కష్టాలు తీరుతాయి.

నేను, మా పెద్దన్న ఇద్దరు వికలాంగులమే. మా నాన్నకు ఆరోగ్యం బాగా లేదు. మా అమ్మ జమ్మక్క ప్లాస్టిక్ సామాన్లు అమ్మి మమ్మల్ని పోషిస్తుంది. చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు రూ.6వేలు పింఛన్ ఇచ్చాడు. నాకు మా అన్నకు ఇద్దరికి కలిపి రూ.12వేలు పింఛన్ వచ్చింది. ఇకపై మాకు కష్టాలు ఉండవు ఎవ్వరిపైనా ఆధారపడం.

- రంగన్న దివ్యాంగుడు, ఆదోని.





నంద్యాల పట్టణంలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్, మాజీ మంత్రి ఏరాసుప్రతాప్ రెడ్డి తదితరులు



బనగానపల్లెలో దివ్యాంగుడికి పింఛన్ అందజేస్తున్న రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

తొలి రోజు 95 శాతం

నంద్యాల (కల్చరల్), జూలై 1: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా తొలిరోజు సోమవారం పింఛన్ల పంపిణీ 95.32 శాతం నమోదైనట్లు కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,21,240 మందికి ఏప్రిల్, మే, జూన్ మూడు మాసాల బకాయిలతో కలిపి రూ.150.23 కోట్లు మంజూరైందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,14,039 మంది లబ్ధిదారులకు వృద్ధాప్య, 67,736 మందికి వితంతు, 4,286 మందికి ఒంటరి మహిళ, 2,919 మందికి డప్పు కళాకారుల పింఛన్లు, 2,421 మందికి చర్మకారుల, 26,185 మందికి వికలాంగ, తదితర కేటగిరీలకు చెందిన వారికి పింఛన్లు పంపిణీ చేశామన్నారు. తొలిరోజు 2,10,867 మందికి పంపిణీ చేయగా 10,364 మందికి పెండింగ్ ఉందన్నారు. వారికి కూడా మంగళవారం పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేటలో పింఛన్లను పంపిణీ చేయగా.. నంద్యాలలోని ఫరూక్‌నగర్‌లో మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అందజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖరరెడ్డి, జయసూర్య, గౌరు చరిత, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి తమ నియోజకవర్గాల్లో పింఛను పంపిణీని చేపట్టారు. నందికొట్కూరు నియోజకవర్గంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు మాండ్ర శివానందరెడ్డి పింఛన్లను ఎమ్మెల్యే జయసూర్యతో కలిసి పంపిణీ చేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.



ఆళ్లగడ్డలో పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



డోన్‌లో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి



గడివేములలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి



ఆత్మకూరు మండలంలోని నాగలూటి చెంచుగూడెంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



నందికొట్కూరులో పింఛన్లను అందజేస్తున్న టీడీపీ రాష్ట్ర నాయకుడు మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నిలిచిన ఆన్‌లైన్ సేవలు

పునరుద్ధరించిన అధికారులు

శ్రీశైలం, జూలై 1: శ్రీశైలం దేవస్థానం ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ఆదివారం సాంకేతిక లోపంతో ఆన్‌లైన్ టికెట్లు నిలిచి పోయాయి. ఆదివారం సాయంత్రం తలెత్తిన సమస్య సోమవారం రాత్రి వరకు కొనసాగింది. ఎట్టకేలకు రాత్రి 8 గంటల తరువాత శ్రీశైలం దేవస్థానం ఆన్‌వెబ్ సైట్ భక్తులకు అందుబాటులోకి వచ్చింది. సాంకేతిక సమస్య ఏర్పడిన వెంటనే శ్రీశైల దేవస్థానం అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. రూ.500 వీఐపీ బ్రేక్ దర్శనం, రూ.150 శీఘ్రదర్శనం, రూ.300 అతిశీఘ్ర దర్శనం టిక్కెట్లను మాన్యువల్‌గా భక్తులకు విక్రయించారు. మరోవైపు ముందస్తు ఆన్‌లైన్ టిక్కెట్లు పొందిన భక్తులు మాత్రమే ఆర్జితసేవలో పాల్గొన్నారు. ఇదిలా ఉంటే, సాంకేతిక లోపం వల్ల ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న టిక్కెట్లు పొందలేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేవస్థానం వెబ్‌సైట్ ప్రారంభించి ఏడాది కాలం అయింది. దేవస్థానం వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు పునఃరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

అర్జీదారుల సమస్యలు పరిష్కరించండి

- కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు
- పీజీఆర్ఎస్‌కు 104 వినతులు

నంద్యాల (కల్చరల్), జూలై 01: ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో పద్మజ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. బడ్జెట్‌తో కూడిన సమస్యల మినహా పరిష్కరించదగ్గ సమస్యలను ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 104 మంది కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

- పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులను నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో పద్మజ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ నిర్మల తదితర అధికారులు పాల్గొన్నారు.



వినతులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు,

ఫిర్యాదులు పునరావృతం కావొద్దు : ఎస్పీ

నంద్యాల క్రైం, జూలై 1: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో ఇచ్చిన ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని బొమ్మలసత్రంలో గల జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 52 మంది అర్జీదారులు పాల్గొని తమ సమస్యలను నేరుగా ఎస్పీతో మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సిబ్బందిని ఆదేశించారు. సోమవారం 52 ఫిర్యాదులు వచ్చాయి. నంద్యాల పట్టణంలో రియల్‌టైం ఇన్‌స్టిట్యూట్ అనే సంస్థ నిర్వాహకుడు నాగేంద్రబాబు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరిట రూ.2.50లక్షలు మోసం చేశాడని బాధితుడు షేక్ అన్వర్‌బాషా ఎస్పీని ఆశ్రయించాడు. పేరుసోముల గ్రామానికి చెందిన అజ్మీర్‌సాహెబ్ అనే వృద్ధుడు తనకు పిత్రార్జితంగా వచ్చిన ఆస్తిని తన ఇద్దరు కుమారులకు సమానంగా పంచి తన జీవనానికి ఒక ఎకరం పొలం ఉంచుకున్నాడు. అయితే ఆ ఎకరాన్ని కూడా తమకు ఇవ్వాలని ఇద్దరు కుమారులు తనను శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నారని న్యాయం చేయాలని ఎస్పీకి మొరపెట్టుకున్నాడు. మరో కేసులో నంద్యాల పట్టణానికి చెందిన కరణం రామ్మోహన్ అతని తమ్ముడు కరణం రాజేష్ నమ్మించి రూ.20 లక్షలకు ఐదు సెంట్ల స్థలం తనకు విక్రయించినట్లు మేడం శివరామిరెడ్డి ఎస్పీ దృష్టికి తెచ్చారు. సదరు స్థలాన్ని తనకు తెలియకుండా వేరేవారికి రిజిస్ట్రేషన్ చేయించి తనను మోసం చేశారని న్యాయం చేయాలని కోరాడు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, వెంకటేశ్వరరావు, సూర్యమౌళి, ఎస్పీ సీసీ నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి
- జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న శ్రేణులు



ఎమ్మిగనూరు మండలంలోని బోడబండ గ్రామంలో సీఎం ఫొటోను నెత్తిన పెట్టుకొని క్షీరాభిషేకం చేయిస్తూ అభిమానాన్ని చాటుకున్న దివ్యాంగుడు వడ్డె చెన్నప్ప



హుశేనాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న నంద్యాల టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్

కర్నూలు(అర్బన్), జూలై 1: ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు మరోసారి తానేంటో నిరూపించారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఉదయం 5:30 గంటలకే టీడీపీ శ్రేణులు తరలివచ్చి పింఛన్ల పంపిణీని పర్యవేక్షించారు. మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డీఆర్‌డీపీ పీడీ సలీం బాషా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగర కార్యదర్శి నాగరాజు యాదవ్, సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బిర్లా గడ్డ స్లమ్ ఏరియాలో లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఒకే రోజు పంపిణీ చేయించామన్నారు. మొదటి నెలలోనే రెట్టింపు చేసి పంపిణీ చేసిన ఘనత దేశంలోనే చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ త్వరలో అన్న క్యాంటీన్లు కూడా ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకత్వానికి ముందుచూపు లేకపోవడం, ఆ పార్టీ నేతల ధనదాహంతో ప్రజలకు ఏమాత్రం మేలు చేకూరలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ముంతాజ్, సత్రం రామక్రిష్టుడు, బాలవెంకటేశ్వరరెడ్డి, బేత క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు నగరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు

కనిపించే దేవుడు చంద్రబాబు

ఎమ్మిగనూరు రూరల్, జూలై 1: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారు. మాకు పింఛన్ రూ.6వేలు వస్తుందని కలలో కూడా ఊహించలేదు. దివ్యాంగులంటే అందరూ చిన్నచూపు చూసే పరిస్థితుల్లో చంద్రబాబునాయుడు రూ.6వేల పింఛన్ ఇచ్చి మాపై ప్రేమ, అప్యాయత చాటుకున్నారు. మా ఇంట్లో నా భర్య, నేను ఇద్దరు వికలాంగులమే. మాకు ముగ్గురు సంతానం. ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఒక్కొక్కరికి రూ.6వేల చొప్పున రూ.12వేలు ఇస్తున్నాడు. దీంతో మా సంసారం కష్టాలు తగ్గిపోతాయి.

- వడ్డె చెన్నప్ప, దివ్యాంగుడు, బోడబండ గ్రామం, ఎమ్మిగనూరు మండలం.

దేవుడిచ్చిన పెద్దన్న చంద్రబాబు

ఆదోని, జూలై 1: దేవుడు ఇచ్చిన మా పెద్దన్న చంద్రబాబు అని దివ్యాంగుడు గోవిందు అన్నారు. ఆదోని మండలం మండగిరి గ్రామపంచాయతీలో గోవిందు, తన తల్లి ఈరమ్మ నివసిస్తున్నారు. ఒకే కుటుంబంలో తల్లి, కుమారుడికి ఇద్దరికీ పింఛన్ ఇవ్వడంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. గోవిందు గతంలో డ్రైవర్‌గా పనిచేసేవాడు. అయితే ఓ రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోయాడు. అప్పటి నుంచి తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్, తనకు వచ్చే వికలాంగ పింఛన్‌తోనే కుటుంబాన్ని పోషించుకునేవాడు. పిల్లల చదువులతో పాటు కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారిన సమయంలో ఇంటికి పెద్దన్నగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటూ తమకు అదనంగా మరో నాలుగు వేల రూపాయలు ఎక్కువ ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. ఇప్పుడు తల్లికి, గోవిందుకు కలిపి రూ.10వేలు పింఛను వస్తోంది.



పింఛన్ నగదును పంపిణీ చేస్తున్న సిబ్బంది

జిల్లా వృత్తి విద్యాధికారిగా పరమేశ్వరరెడ్డి

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 1: డీవీఈవో ఉద్యోగ బాధ్యతలను యెల్లంపల్లి పరమేశ్వరరెడ్డి సోమవారం స్వీకరించారు. డీవీఈవోగా పని చేస్తున్న జమీర్‌పాషా ఉద్యోగ విరమణ పొందడంతో ఈ పోస్టు ఖాళీ ఏర్పడింది. గోనెగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న పరమేశ్వరరెడ్డికి జిల్లా వృత్తి విద్యాధికారిగా బాధ్యతలు అప్పగిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు రాష్ట్ర విద్యాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కర్నూలు, జూలై 1: నగర శివారులో కర్నూలు-దూపాడు రైల్వేస్టేషన్ల మధ్యలో రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో రైల్వే పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని వయస్సు 45 నుంచి 50ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. నలుపు రంగు అడ్డం నిలువుగీతలు ఉన్న చొక్కా, పూల అడ్డపంచ మృతదేహం మీద ఉన్నాయి. మృతుని వివరాలు తెలిసిన వారు 9441970940 నెంబరుకు ఫోన్ చేయాలని హెడ్ కానిస్టేబుల్ కోదండరాముడు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

ఐటీఐలలో రెండో విడత ప్రవేశానికి దరఖాస్తులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 1: 2024-25 విద్యాసంవత్సరానికిగాను జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో ప్రవేశం కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కర్నూలు డిస్ట్రిక్ట్ ప్రైవేటు ఐటీఐ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సోమవారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన అభ్యర్థులు ఇంటర్, డిగ్రీ పాసైన, ఫెయిలైన అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు జూలై 24వ తేదీ చివరి గడువు అన్నారు. మహిళా అభ్యర్థులకు ప్రతి 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. వివరాల కోసం సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలను సంప్రదించాలని సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ దామోదర్ చౌదరి, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంటు ఆదినారాయణ తెలిపారు.

విద్యుదాఘాతంతో గని కార్మికుడు మృతి

బనగానపల్లె, జూలై 1: మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వడ్డెరమేశ్ (30)అనే వ్యక్తి నాపరాయి గనిలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు నందివర్గం పోలీసులు సోమవారం తెలిపారు. గనిలో విద్యుత్ వైర్ సరిచేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. రమేశ్ మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వవైద్యశాలకు తరలించి బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాయలసీమ వర్సిటీ వీసీ రాజీనామా

రిజిస్ట్రార్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు



రిజిస్ట్రార్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు

కర్నూలు(అర్బన్), జూలై 1: కర్నూలు జిల్లాలోని రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్ తన పదవీకి రాజీనామా చేశారు. సీఎంవో మౌఖిక ఆదేశాలతో ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని పలు వర్సిటీల వీసీలు, రిజిస్ట్రార్లు రాజీనామాలు చేస్తున్నారు. ఇదే కోవలో రాయలసీమ వర్సిటీ వీసీ సుధీర్ ప్రేమ్ కుమార్ తన పదవికి రాజీనామా చేశారు. ఇక ఇప్పటికే రిజిస్ట్రార్‌గా రాజీనామా చేసిన నాగుల అంకన్న స్థానంలో పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ సముద్రాల వెంకటేశ్వర్లు ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఆయనకు వర్సిటీలోని బోధన, బోధనేతర సిబ్బంది పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- న్యాయాధికారి పాండురంగారెడ్డి



కొత్త క్రిమినల్ మేజర్ యాక్టు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న 6వ అదనపు జిల్లా న్యాయాధికారి పాండురంగారెడ్డి

కర్నూలు(లీగల్), జూలై 1: కొత్త క్రిమినల్ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కర్నూలు 6వ అదనపు జిల్లా న్యాయాధికారి పాండురంగారెడ్డి సూచించారు. సోమవారం నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు అమలులోకి వచ్చిన సందర్భంగా 6వ అదనపు జిల్లా కోర్టులో ఆయన కేక్‌ను కట్ చేసి మూడు చట్టాలతో కూడిన క్రిమినల్ మేజర్ యాక్టు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాలపై న్యాయవాదులు, పోలీసులు అవగాహన పెంచుకుంటే కక్షిదారులకు తగిన న్యాయం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాములు, న్యాయవాదులు ఎస్.శివరామకృష్ణ ప్రసాద్, బద్దల లక్ష్మీనారాయణ, షాబుద్దీన్, ఎన్. నరేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడి చేతిలో ప్రభుత్వ డేటా

- సచివాలయంలోని అధికారి కుర్చీలో కూర్చున్న వైనం
- పింఛన్లకు పేర్లు నమోదు చేస్తానని కంప్యూటర్ ముందు హల్‌చల్

ఆదోని రూరల్, జూలై 01: ఇన్ని రోజులు అధికారానికి అలవాటుపడ్డ వైసీపీ నాయకులు అంత త్వరగా వాస్తవ ప్రపంచంలోకి రాలేకపోతున్నారు. ఓ వైసీపీ నాయకుడు గ్రామ సచివాలయంలోకెళ్లి అధికారుల కుర్చీలో దర్జాగా కూర్చొని అక్కడి కంప్యూటర్‌ను వినియోగించుకున్నాడు. అంతేగాక అక్కడికి వచ్చిన ప్రజలతో.. మీకు పింఛన్లు రావడం లేదా... అప్లికేషన్లు ఇవ్వండి నేను నమోదు చేస్తా.. క్యాస్ట్ సర్టిఫికెట్ అప్రూవల్ చేయాలా? చెప్పండి అని హల్‌చల్ చేశాడు. దీన్ని స్థానిక ప్రజలు ప్రశ్నించారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఆదోని మండలం మదిరె సచివాలయం-1లో వైసీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ ప్రధాన అనుచరుడైన అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు విజయ్‌కుమార్ సోమవారం సచివాలయానికి వెళ్లి ఈ వ్యవహారం వెలగబెట్టాడు. దీంతో ప్రజలు.. నీకేమైనా ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందా? అని నిలదీశారు. కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఇంత జరుగుతోంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. ఇన్ని రోజులు సాయిప్రసాద్ రెడ్డి కనుసన్నల్లో నడిచిన విజయ్‌కుమార్ ప్రభుత్వం మారినా కూడా సచివాలయంలో తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడని ప్రజలు ఆరోపించారు.



కంప్యూటర్ ఆపరేట్ చేస్తున్న వైసీపీ నాయకుడు

విజయ్ కుమార్ వైసీపీ నాయకుడే

గ్రామ సచివాలయంలో వైసీపీ నాయకుడు విజయ్ కుమార్ వ్యవహారం ముమ్మాటికి తప్పే. అతడు ఆపరేట్ చేస్తున్న సిస్టమ్ ఎవదో విచారిస్తున్నాం. ఉదయం సిబ్బంది అంతా పింఛన్ల పంపిణీ కి వెళ్లారు. ఈ విషయం విచారించి పోలీసులకు ఫిర్యాదు చేస్తాం.

- నాగరాజు, పంచాయతీ కార్యదర్శి, మదిరె

రైల్వే కోచ్ పరిశ్రమను తక్షణమే పూర్తి చేయండి

మంత్రులు, రైల్వే బోర్డు చైర్మన్‌కు వినతి పత్రాలు ఇచ్చిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామం సమీపంలో నిర్మిస్తున్న రైల్వే కోచ్ పరిశ్రమల పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు రైల్వే మంత్రులు, బోర్డు చైర్మన్‌ను కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన ఎంపీ నాగరాజు సోమవారం రైల్వే శాఖ సహాయ మంత్రులు సోమన్న, రవనీత్‌సింగ్, రైల్వే బోర్డు చైర్మన్ జయవర్మ సిన్హాలను కలసి వినతి పత్రాలు అందజేశారు. 2014లో అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు మధ్యలోనే ఆగిపోయాయని అన్నారు. మంత్రులు, రైల్వే బోర్డు చైర్మన్ జోక్యం చేసుకొని త్వరలో పనులు పూర్తి చేసి పరిశ్రమను వినియోగంలోకి తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని కోరారు. స్పందించిన మంత్రి సోమన్న ఈ పరిశ్రమపై నివేదిక ఇవ్వాలని రైల్వే అధికారులను ఆదేశించారని ఎంపీ నాగరాజు తెలిపారు.

కొత్తచట్టాలపై అవగాహన అవసరం

- ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలి
- బాధితులకు న్యాయం చేయాలి.. ● ఎస్పీ జీ. కృష్ణకాంత్

కర్నూలు, జూలై 1: కొత్త చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకొని.. ప్రజలకు మరింత సమర్థవంతంగా న్యాయం అందివ్వాలని ఎస్పీ జి. కృష్ణకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కల్లూరు మండలం ఉలిందకొండ పోలీస్‌స్టేషన్‌లో నూతన చట్టాల గురించి ఆయన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీరో ఎఫ్ఐఆర్, నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లకుండా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు, ఈ-మెయిల్స్, ఎస్ఎంఎస్‌లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ వంటి అత్యాధునిక విధానాలు న్యాయ వ్యవస్థలోకి రావడం కొత్త చట్టాల ముఖ్య ఉద్దేశమన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాలకు స్వస్తి పలుకుతూ ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు స్థానంలో కొత్తగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యం అధినీయం చట్టాల్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. బాధితులకు వేగవంతమైన న్యాయం అందించేందుకు వీలుగా కొత్త క్రిమినల్ చట్టాల్లో కీలక మార్పులు తీసుకువచ్చిందన్నారు. వీటి వల్ల కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పులు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ ప్రసాద్, కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఉలిందకొండ ఎస్ఐ నరేష్, కేవీ సుబ్బారెడ్డి, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, వెలుగు జీఎంఎస్‌కేఎస్ కర్నూలు బిట్స్ కళాశాల, అశోకా, ఎడిఫై, కేవీ సుబ్బారెడ్డి కళాశాల విద్యార్థులు, ఉలిందకొండ గ్రామస్థులు పాల్గొన్నారు.

న్యాయ సంహితలో కొత్తగా 21 సెక్షన్లు

దర్యాప్తులో శాస్త్రీయత, నిపుణతకు పెద్దపీట: ఎస్పీ

నంద్యాల క్రైం, జూలై 1: కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లో 21సెక్షన్లు కొత్తగ చేరాయని ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లాలో కొత్త చట్టాలపై సోమవారం జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లు, వివిధ పాఠశాలలు, కళాశాలల్లో పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్పీ వెల్లడించారు. నూతన చట్టాలపై గత నెల 16నుంచి 30వ తేదీ వరకు కానిస్టేబుల్ నుంచి ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు పోలీస్ స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్, జిల్లా పరిధిలో ప్రతిరోజూ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. నూతన చట్టాలతో ఆన్‌లైన్‌లో వారెంట్లు జారీ అవుతాయని పేర్కొన్నారు. గరిష్టంగా 15రోజుల వరకు నిందితులను రిమాండ్‌లోకి తీసుకోవచ్చన్నారు. శాస్త్రీయపద్ధతిలో దర్యాప్తు చేయడం, నేరాలకు కఠిన శిక్షలు విధించడం, దర్యాప్తుకు నిర్దేశిత కాలపరిమితి విధించడం మొదలైనవి ఈ చట్టాల్లో చేరాయని అన్నారు.

ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తాం

పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎస్పీ కృష్ణకాంత్

కర్నూలు, జూలై 1: పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలపై విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ కృష్ణకాంత్ అన్నారు. స్థానిక కొత్తపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎస్పీ జి. కృష్ణకాంత్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయి.

- బెంగుళూరు స్టార్టప్ ఎస్‌బీఎస్‌ఆర్ మార్కెటింగ్ మార్క్ కంపెనీ పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తామని సుమారు 80 మంది నుండి డబ్బులు తీసుకుని మోసం చేశారని అనంతపురం, నంద్యాల, కదిరి, తిరుపతి, గుంటూరు, కర్నూలు జిల్లాలకు చెందిన రఫీ, సుమన్ ఫిర్యాదు చేశారు.
- ఎమ్మిగనూరు శాంతరాజు అనే వ్యక్తి తన ఇంటికి నకిలీ నోటీసులు పంపిస్తూ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడని కర్నూలుకు చెందిన వెంకటేశ్ ఫిర్యాదు చేశారు.
- కర్నూలు సిరి గార్డెన్-రియల్ ఎస్టేట్ పేరుతో 2 ప్లాట్లు ఇస్తామని పది సంవత్సరాలపాటు కంతులు కట్టించుకుని మోసం చేశారని నంద్యాలకు చెందిన శ్రీలత ఫిర్యాదు చేశారు.
- కుమారుడు ఆస్తి ఇవ్వాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఉల్చాల గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి ఫిర్యాదు చేశారు.
- సెంట్రల్ గవర్నమెంటు కాంట్రాక్టులు ఇప్పిస్తామని కర్నూలుకు చెందిన వ్యక్తులు డబ్బులు తీసుకుని మోసం చేశారని బెంగుళూరు, హైదరాబాదులకు చెందిన హరిబాబు యాదవ్, కేవీ చౌదరి ఫిర్యాదు చేశారు.
- ఎల్ఎల్‌సీ కాలువపై ఎద్దుల బండి రస్తా ఉన్నా కూడా ఎద్దుల బండి వెళ్లనివ్వకుండా ఒక వ్యక్తి అడ్డుపడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సీ. బెళగల్ మండలం బుర్రందొడ్డి గ్రామానికి చెందిన రాంబాబు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జే. బాబు ప్రసాద్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సీఐ శివశంకర్ పాల్గొన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

నలుగురు ఉద్యోగులపై ఏసీబీకి ఫిర్యాదు

- కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్



మాట్లాడుతున్న సూపరింటెండెంట్

కర్నూలు(హాస్పిటల్), జూలై 1: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పరిపాలన విభాగంలో నలుగురు ఉద్యోగులపై ఏసీబీకి ఫిర్యాదులు అందాయనీ కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆసుపత్రిలోని ధన్వంతరీ హాలులో డాక్టర్స్ డే ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫిర్యాదులు వచ్చిన ఓ జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ సీట్లను మార్పు చేశామన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది 90 శాతం పనితీరు మెరుగు పడిందన్నారు. లీవ్ ప్రపోజల్స్ ఆర్‌డీకి పంపించడానికి నెల రోజుల నుంచి తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఓ నర్సు ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో స్పందించిన ఆయన సమస్యను పరిష్కరించాలని ఏఓను ఆదేశించారు. కార్యక్రమంలో సీఎస్‌ఆర్ఎంవో వెంకటేశ్వరరావు, ఏఆర్ఎంవో వెంకటరమణ, ఏవో శ్రీనివాసులు, ఆఫీస్ సూపరింటెండెంట్ కుమారస్వామి, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎస్‌పి సావిత్రీబాయి, ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ చిరంజీవి, రాజశేఖర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన క్రిమినల్ చట్టాలను నిలిపివేయాలి

కర్నూలు(లీగల్), జూలై 1: కొత్త క్రిమినల్ చట్టాలను వెంటనే నిలిపివేయాలని, ఇందుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కృషి చేయాలని స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు పాలూరి రవిగువేరా మాట్లాడుతూ ఈ కొత్త చట్టాలు ప్రజల హక్కులను కాలరాస్తాయని, ఈ చట్టాలు రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్, న్యాయవాదులు ఈ. రాజేష్, కే. ప్రభాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారుల ఆనందోత్సాహం

● పండుగ వాతావరణంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం ● లబ్ధిదారులకు నగదు అందజేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు


నందికొట్కూరు రూరల్: కొణిదేల గ్రామంలో క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి


పాములపాడు: కంబాలపల్లి గ్రామంలో..


గోస్పాడు: జూలేపల్లెలో..


పగిడ్యాల: నెహ్రూనగర్‌లో..


బండిఆత్మకూరు: వి.కోడూరు గ్రామంలో..


జూపాడుబంగ్లా: మండ్లెం గ్రామంలో..


మహానంది: మసీదుపురంలో..


మిడుతూరులో..


గడివేముల: బూజనూరు గ్రామంలో..


శ్రీశైలంలో..


నంద్యాలలో పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్


పాణ్యంలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత


ఆత్మకూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా


నందికొట్కూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి


నంద్యాలలోని పీవీ నగరలో పింఛన్ పంపిణీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి


భీమవరంలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఫిరోజ్


వెలుగోడులో పింఛన్ పంపిణీ చేస్తున్న బుడ్డా శైలజ


కొత్తపల్లి: కొక్కెరంచలో..

నంద్యాల (నూనెపల్లె), జూలై 1: రాష్ట్రంలో సామాజిక పెన్షన్ల పెంపు చంద్రబాబుతోనే సాధ్యమైందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని 6,7,10,12,36,37,38వ వార్డుల్లో సుడిగాలి పర్యటన చేసి సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు శేషాద్రి గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయ ఆవరణలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

నంద్యాల టౌన్: న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఉదయమే తన సొంత 10వ వార్డులో వార్డు టీడీపీ ఇన్‌చార్జీ బోయ గోవింద నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటికి పింఛన్ పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు ఉదయమే బొమ్మలసత్రం ప్రాంతంలో ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ పంపిణీని చేశారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి కూడా ఉన్నారు. అక్కడి నుంచి మంత్రి, కలెక్టర్, కమిషనర్, తదితరులు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు.

నంద్యాల రూరల్: నంద్యాలలోని పీవీ నగర్, కానాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, భీవవరంలో టీడీపీ జిల్లా కార్యదర్శి ఫిరోజ్ పింఛన్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చారని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడతారని అన్నారు. శిరివెళ్ల మండలంలోని గోవిందపల్లె గ్రామంలోని సచివాలయం-1, సచివాలయం-2లోని పింఛన్ పంపిణీ కార్యక్రమంలో డీఆర్‌డీఎ పీడీ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

గోస్పాడు: మండలంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు, నాయకులు అధికారులతో కలిసి వృద్ధులు, దివ్యాంగులు, వితంతుల ఇంటింటికి వెళ్లి ఫింఛన్ల పంపిణీ చేపట్టారు. జూలేపల్లె గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సెం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు వృద్ధులు క్షీరాభిషేకం చేశారు. ఎంపీడీవో నాగ అనసూయ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద నగదును పంపిణీ చేసేందుకు అటు ఎమ్మెల్యే, అధికారులు, ఇటు నాయకులు, కార్యకర్తలు ఉదయాన్నే లబ్ధిదారులకు వెళ్లి పింఛన్ అందజేశారు. నందికొట్కూరు పట్టణంలోని ఆత్మకూరు రోడ్డులోని బైరెడ్డి నగర్‌లో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. మధ్యాహ్నం నందికొట్కూరు పట్టణంలోని కోటా వీధి, పగిడ్యాల రోడ్డులోని ట్యాంక్ ఏరియా తదితర ప్రాంతాల్లో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. ట్యాంక్ ఏరియాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ చంద్రబాబు పింఛన్‌దారులకు ఇచ్చిన హామీని అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ఈ సారి చంద్రబాబు పాలనలో నూతన ఒరవడిని చూస్తామనడానికి ఇది తొలిఅడుగు మాత్రమే అన్నారు. నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ రబ్బాని, కౌన్సిలర్ జాకీర్, క్లస్టర్ ఇన్‌చార్జి ముర్తుజావళి, జాకీర్, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి విక్టర్, రిటైర్డ్ ఎస్.ఐ జాన్, జమీల్, రసూల్, డా. వనజ, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

● ఒక్క చాన్స్‌తో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ద్రోహిగా మిగిలారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లబ్ధిదారులకు నగదును నందికొట్కూరు పట్టణంలో అందజేశారు. అనంతరం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. పెంచిన పింఛన్ నగదును తీసుకుంటూ పేద వర్గాల ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. పేదల పక్షపాతిగా బాబు నిలిచారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టి రాష్ట్రం నుంచి పరారయ్యారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్‌రెడ్డిని నమ్మే స్థితిలో లేరన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వైసీపీ మూలాలు ఇక్కడ ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారు కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, కాకరవాడ చిన్న వెంకటస్వామి, గుణశేఖర్‌రెడ్డి, సాహెబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్: మండలంలోని కొణిదేల, అల్లూరు, గ్రామాలలో ఎమ్మెల్యే జయసూర్య, టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకరవ్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నెరవేర్చారని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దామోదరెడ్డి, ఎంపీడీవో నరేష్ కృష్ణ, మాజీ ఎంపీపీ ప్రసాదరెడ్డి, ఓబుల్ రెడ్డి, పీఎస్ గోపాల్, రవీంద్రబాబు, వీఆర్వోలు సురేష్, సుజిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● పింఛన్ పంపిణీలో భాగంగా కొణిదేల గ్రామంలో సభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర శివానందరెడ్డితో పాటు నాయకులు టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గతంతో కొణిదేలకు వచ్చారని, భవిష్యత్తులో ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటామని చెప్పారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఆయనకు గుర్తుచేసి గ్రామానికి పిలుచుకుని వచ్చి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

కొత్తపల్లి: ఎంపీడీవో జవహర్‌బాబు, ఎంఈవోలు శ్రీరాములు, ఇనయతుల్లా, ఏవో మహేష్, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మిగిలిన వారికి మంగళవారం పంపిణీ చేస్తామని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హాజరవుతారని ఎంపీడీవో తెలిపారు. కొక్కెరంచలో టీడీపీ మండల కన్వీనర్ నారపురెడ్డి, శివపురంలో క్లస్టర్ ఇన్‌చార్జి లింగస్వామి గౌడు, చంద్రశేఖర్ యాదవ్, నందికుంటలో నాయకులు జహరుల్లా, కొత్తపల్లిలో సర్పంచ్ లక్ష్మీదేవి, మోహన్, లింగాపురంలో చిన్న పుల్లారెడ్డి పింఛన్ పంపిణీ చేశారు. గువ్వలకుంట్ల, వీరాపురంలో రామచంద్రారెడ్డి, కర్నాటి శివారెడ్డి, దుద్యాలలో మల్లారెడ్డి, రఫీ, ముసలిమడుగులో రామక్రిష్ణారెడ్డి, రహీంఖాన్, షఫీవుల్లా, చిన్న గుమ్మడాపురంలో రాజు, దర్గయ్య పింఛన్ అందించారు. ఎదురుపాడులో చంద్రశేఖర్ రెడ్డి, నారాయణ, పెద్దగుమ్మడాపురంలో నాగశేషన్న, శ్రీనివాస నాయక్, ఎర్రమఠంలో చంద్రారెడ్డి, పరమేశ్వరరెడ్డి, సింగరాజుపల్లిలో జడ్.వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటస్వామిరెడ్డి, గోకవరంలో స్వామిరెడ్డి తదితర నాయకులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాములపాడు: పాములపాడు, కంబాలపల్లిలో ఆళగడ్డ హరి సర్వోత్తమరావు, మధుకృష్ణ, గోవిందు, రుద్రవరంలో సురేశ్, రామకృష్ణ, జూటూరులో పూసలక్రిష్ణ, హఫీజ్, క్రిష్ణరావుపేటలో రామక్రిష్ణ, జనార్దన్, సన్నీ పింఛన్ పంపిణీ చేశారు. అలాగే తుమ్మలూరులో సత్యంరెడ్డి, ఏసేపు, అలీసాహెబ్, లింగాలలో స్వాములు, ఇస్కాలలో ఈశ్వరరెడ్డి, నాగలక్ష్మిరెడ్డి, లింగస్వామి, కలీముల్లా, ఎర్రగూడూరులో హరినాథ్‌రెడ్డి, లింగేశ్‌గౌడ్, మిట్టకందాలలో హరిప్రసాద్, మల్లికార్జునయాదవ్, మద్దూరులో తిమ్మారెడ్డి రవీంద్రరెడ్డి, బానుముక్కలలో వెంకటేశ్వరరావు పింఛన్ అందేశారు. బానకచెర్లలో చంద్రశేఖర్, వేంపెంటలో లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ అంజేశారు. అన్ని గ్రామాలలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

జూపాడుబంగ్లా: మండలంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గ్రామాల్లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. టీడీపీ నాయకులు గిరీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లుయాదవ్, రమణారెడ్డి, రామోహ్మన్‌రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, రవికుమార్‌యాదవ్, జంగాలపెద్దన్న, సైఫద్దీన్, బాబు, మన్సూర్‌బాషా, వెంకటరమణారెడ్డి, ప్రకాశం, పరమేశ్వరరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రవికాంత్, ఉసేనయ్య తదితరులు పాల్గొన్నారు. జూపాడుబంగ్లా వెలుగు కార్యాలయంలో మంగళవారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తజయసూర్య ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి వస్తున్నారని ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు.

పగిడ్యాల: పగిడ్యాల ఎంపీడీవో కార్యాలయం వద్ద లబ్ధిదారులకు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల లోక్‌సభ నియోజకరవ్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి పింఛన్ పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీడీవో కవిరాజ్, తహసీల్దార్ నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, పుల్యాల రాజశేఖరరెడ్డి, వాసురెడ్డి, దామోదర్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

● నెహ్రూనగర్ సచివాలయం వద్ద పంపిణీ సందర్భంగా టీడీపీ నాయకుడు లోకానందరెడ్డి, హేమసుందరరాజు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఫొటోలకు క్షీరాభిషేకం చేశారు.

మిడుతూరు: మిడుతూరులో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానంద రెడ్డి చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేశారు. ఎంపీడీవో గంగావతి, తహసీల్దార్ తులశమ్మ, సర్పంచ్ జయలక్ష్మమ్మ, కన్వీనర్ రమేష్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, ఇద్రుస్, ప్రమోద్ రెడ్డి, శివరామి రెడ్డి, సర్వోత్తమ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలోని జీవనజ్యోతి దివ్యాంగుల కార్యాలయంలో సోమవారం దివ్యాంగులు సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, దివంగత ఎన్టీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సంఘం అధ్యక్షుడు మేడం వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

బండిఆత్మకూరు: పింఛన్ విషయంలో ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ సభ్యుడు డాక్టర్ చిట్టిబొట్ల భరద్వాజశర్మ, టీడీపీ సీనియర్ నాయకుడు సురేష్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ కంచర్ల మనోహర్‌చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జ్ చిన్న తింగారెడ్డి అన్నారు. పింఛన్‌దారులకు నగదును అందజేశారు. కార్యక్రమాల్లో, నరసింహారెడ్డి, మల్లీశ్వరరెడ్డి, చెన్నారెడ్డి, ఈశ్వరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాగరాజు, వెంకటరామయ్య, బాలుడు, శంకర్‌రెడ్డి, శంకర్, మదన్‌భూపాల్ పాల్గొన్నారు.

మహానంది: మసీదుపురంలో టీడీపీ నాయకుడు మౌళీశ్వరరెడ్డి చేతుల మీదుగా సచివాలయం ఉద్యోగులు పింఛన్‌ను పంపిణీ చేయించారు. చెయ్యించారు. గోపవరంలో టీడీపీ యువత కార్యదర్శి క్రాంతికుమార్, నందిపల్లిలో మహేశ్వరరెడ్డి, ఈశ్వరరెడ్డి, మహేష్ ఆధ్వర్యంలో పింఛన్ అందజేశారు. మహానందిలో టీడీపీ నాయకులు శ్రీనివాసులు చేతుల మీదుగా అందించారు. బుక్కాపురంలో వినూత్నంగా తప్పెట్ల మోతతో ఇంటింటా తిరిగి అధికారులు, టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. గాజులపల్లి, గాజులపల్లి ఆర్ఎస్‌లో ఎంపీపీ యశస్వినీరెడ్డి, నియోజికవర్గ సమన్వయకర్త రామలింగారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, నాయకులు పింఛన్ పంపిణీ చేశారు.

శ్రీశైలం: శ్రీశైలం మండలంలో సచివాలయం సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, బూత్ కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్‌ను పంపిణీ చేశారు. లబిద్ధదారులు హర్షం వ్యక్తం చేశారు.

వెలుగోడు: ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్కహామిని నెరవేరుస్తామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖరరెడ్డి సతీమణి బుడ్డా శైలజ అన్నారు. వెలుగోడు పట్టణంలోని ఎస్సీ కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెలుగోడు పట్టణంలో షేక్ అహ్మద్ వీధి, దాసరి పేటలో సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఫింఛన్‌దారులకు మిఠాయిలు పంచి పెట్టారు. దాసరి పేటలో ఏకంగా టీడీపీ నాయకుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో పింఛన్‌దారులకు మటన్‌తో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు శేషిరెడ్డి, కలాం, కృష్ణుడు, రజాక్ ఖలీల్, జాకీర్ హుసేన్ చంద్ర, హిదాయత్ రసూల్, శంకర్‌రెడ్డి, భద్రుడు, బీజేపీ నాయకులు ప్రతాప్ ఆచారి, నాగేశ్వరరావు, జనసేన ఫాలు బాషా, సుకన్య పాల్గొన్నారు.

దేశచరిత్రలోనే ప్రథమం: ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు: రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా కింద చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ దేశచరిత్రలోనే చారిత్రాత్మకమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఎన్నికల్లో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు సోమవారం ఆత్మకూరులోని కొత్తపేట, ఏకలవ్యనగర్ కాలనీల్లోని లబ్ధిదారులకు సామాజిక పింఛన్ల సొమ్మును నేరుగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. అలాగే నల్లమలలోని నాగలూటి చెంచుగూడేన్ని సందర్శించి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన రెండు నెలల్లో పింఛన్ల పంపిణీ ప్రక్రియను వైసీపీ ప్రభుత్వం రాద్ధాంతం చేస్తే తాము సచివాలయ ఉద్యోగులతోనే ఈప్రక్రియను పకడ్బందీగా చేపట్టినట్లు వివరించారు. అలాగే సామాజిక పింఛన్లపై వైసీపీ నేతలు అనేక దుష్ప్రచారం చేశారని, కానీ తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకుని వైసీపీ నాయకుల ఇళ్ల వద్దకే వెళ్లి పెరిగిన పింఛన్లను పంపిణీ చేశామని అన్నారు. పేదల కళ్లలో ఆనందమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్, ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ, టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, వేణుగోపాల్, నాయకులు కలిముల్లా, అబ్దుల్లాపురం బాషా, షాబుద్దిన్, సుబ్బరాజు, జనసేన నాయకులు శ్రీరాములు ఉన్నారు.

పేదలకు అండగా టీడీపీ: ఎమ్మెల్యే గౌరు చరిత

పాణ్యం: టీడీపీ పేదల ప్రభుత్వమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. పింఛన్‌ల పంపిణీలో భాగంగా ఆమె సోమవారం పాణ్యం, కౌలూరు గ్రామాలలో పింఛన్ పంపిణీ చేశారు. ఆమె మట్లాడుతూ ఎన్నికల హామీలో ఇచ్చిన వాగ్దానాలను చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కరరెడ్డి, సర్పంచ్ బాలయ్య, డీపీవో మంజులావాణి, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఏపీఎం ప్రసాద్, ఏపీవో విజయరాణి, టీడీపీ నాయకులు జయరాంరెడ్డి, రమణమూర్తి, సుభాన్, ఖాదర్‌బాషా, ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు. కొనిదేడులో టీడీపీ నాయకులు రాంపుల్లారెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి పింఛన్‌దారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈవోఆర్డీ సులోచన ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ చేశారు. కందికాయపల్లిలో ర్యాలీ నిర్వహించారు.

గడివేముల: గని, గడివేముల గ్రామాల్లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులు, నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ రఫిక్, టీడీపీ సీనియర్ నాయకులు కృష్ణా యాదవ్, పంటా రామచంద్రారెడ్డి, మురళీ మోహన్‌రెడ్డి, గని హర్ష, మల్లికార్జున, దిలీప్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, ఖాలిద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అతిసారను అరికట్టాలి: మంత్రి

నంద్యాల (నూనెపల్లె), జూలై 1: అతిసారను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాలలోని సెయింట్ జోసఫ్స్ బాలికల ఉన్నత పాఠశాలలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహించారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, కలెక్టర్ శ్రీనివాసులు, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, డీసీ హెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 1 నుంచి ఆగస్టు 30 వ తేది వరకు అతిసారా వ్యాధిపై విస్తృత స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య సిబ్బంది సూచించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి పాల్గొన్నారు.

కంది విత్తనాల పంపిణీ

గడివేముల, జూలై 1: మండలంలోని గని గ్రామంలో సోమవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత సబ్సిడీపై మంజూరైన కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. టీడీపీ నాయకులు మురళీమోహన్‌రెడ్డి, హర్షవర్ధన్, రాజునాయక్, రంగస్వామినాయక్, సుబ్బానాయక్ పాల్గొన్నారు.

పెరుగుతున్న అతిసార కేసులు

పాములపాడు, జూలై 1: మండలంలోని మిట్టకందాల గ్రామంలో రోజురోజుకు అతిసార కేసులు పెరుగుతున్నాయి. జూన్ 18న రెండు అతిసార కేసులు నమోదయ్యాయి. దీంతో మండల వైద్యాధికారి పర్యవేక్షణలో గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. అయినా గతనెల 29న నాలుగు, 30న 9 కేసులు, సోమవారం 5 కేసులు నమోదు అయ్యాయని వైద్యాధికారి తెలిపారు గ్రామాన్ని సోమవారం ర్యాపిడ్ రెస్పాన్స్ బృందం సందర్శించింది. ముగ్గురు మిట్టకందాల, ఇద్దరు ఆత్మకూరు, ఒకరు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ర్యాపిడ్ రెస్పాన్స్ టీం అసిస్టెంట్ డాక్టర్ మహీంద్రనాద్ కుమార్, నుషరత్, సచిన్‌కుమార్, జాహ్నవిలు గ్రామంలో సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు.

4న విద్యా సంస్థల బంద్

నంద్యాల (నూనెపల్లె), జూలై 1: నీట్‌లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ఈ నెల 4న నిర్వహిస్తున్న దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాలలో బంద్‌కు సంబంధించిన కర పత్రాలను విడుదల చేశారు. పీడీఎస్‌యూ నాయకులు రఫి, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు ఉన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన అవసరం: డీఎస్పీ

నందికొట్కూరు, జూలై 1: నేర కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేర కొత్త చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీతో పాటు పట్టణ సీఐ ప్రకాష్ కుమార్, రూరల్ సీఐ విజయభాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సునీత, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పరిమళాదేవి, అకడమిక్ కోఆర్డినేటర్ రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు: స్వదేశీ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్ సూచించారు. జూలై 1 నుంచి అమలయ్యే భారతీయ కొత్త చట్టాలపై సోమవారం స్థానిక పోలీసు స్టేషన్ నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇంతకాలం బ్రిటీష్ కాలం దేశంలో నాటి చట్టాలనే దాదాపుగా అమలు చేసినట్లు తెలిపారు. అయితే దేశంలో మారిన పరిస్థితులకు స్వదేశీ చట్టాలను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం స్పందించి చట్టసభల్లో కొత్తచట్టాలకు ఆమోదం తెలిపినట్లు వివరించారు. ఇందులో భాగంగా భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్షి అధినియమ్ (బీఎస్ఏ) చట్టాలను రూపకల్పన చేసినట్లు వివరించారు. మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్, కొత్తపల్లి, ఆత్మకూరు ఎస్ఐ హరిప్రసాద్, నారాయణరెడ్డి ఉన్నారు.

బీజేపీలోకి కేశవరెడ్డి

నంద్యాల (కల్చరల్), జూలై 1: కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేత నాగిరెడ్డి కెశవరెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అభిరుచి మధును కలిశారు. అనంతరం బీజేపీ కండువా కేశవరెడ్డి కప్పుకున్నారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సచివాలయ మహిళా ఉద్యోగి అనుమానాస్పద మృతి

నంద్యాల (నూనెపల్లె), జూలై 1: నంద్యాలలోని 29వ వార్డు సచివాలయంలో పని చేస్తున్న ప్లానింగ్ సెక్రటరీ సుధారాణి (32) సోమవారం నూనెపల్లెలోని ఆమె ఇంట్లోని బాత్‌రూములో అనుమానస్పద స్థితిలో మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


సుధారాణి (ఫైల్)

వైద్యులు దేవుళ్లతో సమానం: మంత్రి


ఐఎంఏ దక్షిణ భారత వైద్య సదస్సు కరపత్రాలను విడుదల చేస్తున్న మంత్రి ఫరూక్, వైద్యులు

నంద్యాల (నూనెపల్లె), జూలై 1: ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఆపరేషన్లు చేసి వారిని బతికిస్తున్న వైద్యులు దేవుళ్లతో సమానమని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. ఐఎంఏ ఆధ్వర్యంలో సోమవారం వైద్యుల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ బీసీ రాయ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళలు అర్పించారు. ఐఎంఏ దక్షిణ భారత వైద్య సదస్సు కరపత్రాలను మంత్రి ఫరూక్‌తో పాటు ఐఎంఏ శాఖ వైద్య బృందం సభ్యులు విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ మాట్లాడుతూ.. నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఐఎంఏ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడానికి కృషి చేస్తామన్నారు. 3 దశాబ్దాలకు పైగా వైద్య సేవలందిస్తున్న డాక్టర్ ఎల్‌పీ సహదేవుడు, డాక్టర్ రవికృష్ణ, మధుసూదనరావును ఫరూక్ సన్మానించారు. కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర, జిల్లా శాఖ ప్రతినిధులు, వైద్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు వెలుగులు నింపారు

● డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ● పింఛన్ల పండుగతో అవ్వాతాతల్లో సంతోషం

డోన్, జూలై 1: సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని పేదల జీవితాల్లో వెలుగులు నింపారని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొచ్చెర్వు గ్రామంలో పించన్‌దారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఎమ్మెల్యే కోట్ల పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో 32,797 మంది పింఛన్ల లబ్ధిదారులకు రూ.23.56 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ.7వేలు అందాయని అన్నారు. వికలాంగుల పింఛ న్‌ను రూ.3వేల నుంచి రూ.6వేలకు పెంచి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శేషఫణిగౌడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ లక్ష్మిరెడ్డి, ఓబులాపురం శేషిరెడ్డి, మర్రి రమణ, ఎరుకలి చెరువు శివ, కొచ్చెర్వు రామాంజనేయులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● పింఛన్ల పండుగ కార్యక్రమంలో డోన్ టీడీపీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డితో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు పట్టణంలోని 18, 23, 25 వార్డులలో లబ్ధిదారులకు పింఛన్ల సొమ్మును పంపిణీ చేశారు. పట్టణంలోని 10, 11, 12, 15 వార్డులలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీఈ కేశన్నగౌడు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కొండపేటలోని 13వ వార్డులో మాజీ సర్పంచ్ కేశవయ్యగౌడు, మాజీ ఎంపీపీ శేషఫణిగౌడు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. పట్టణంలోని 22వ వార్డులో బీజేపీ డోన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డె మహారాజ్ పింఛన్లను పంపిణీ చేశారు. మండలంలోని వెంకటనాయునిపల్లె గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, సర్పంచ్ సీలం చంద్రశేఖర్ నాయుడు, కమలాపురం గ్రామంలో సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి, ధర్మవరం గ్రామంలో గౌతమ్‌రెడ్డి, జగదుర్తి గ్రామంలో ప్రతాప్ రెడ్డి, గుమ్మకొండలో సర్పంచ్ దశరథరామిరెడ్డి, హరిశంకర్ గౌడు, చిన్నమల్కాపురం గ్రామంలో తిమ్మయ్య యాదవ్, చిన్న తిమ్మయ్య యాదవ్ పింఛన్లను పంపిణీ చేశారు.

● డోన్ నియోజకవర్గంలోని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఫ్లెక్సీలకు, చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రతి గ్రామం, వార్డులలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పింఛన్ల లబ్ధిదారులు క్షీరాభిషేకం చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

డోన్(రూరల్): మండలంలోని ఆవులదొడ్డి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆవులదొడ్డి గ్రామంలో పింఛన్ లబ్ధిదారులకు డోన్ నియోజకవర్గ జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి చేతులమీదుగా సచివాలయ సిబ్బంది నగదును అందజేశారు. కార్యక్రమంలో ఆలా వెంకటేశ్వర్లు, ఆలా శివశంకర్ రెడ్డి నరసింహులు, బలిజ రామకృష్ణ పాల్గొన్నారు.

ప్యాపిలి: పింఛన్ పెంపుతో అవ్వా, తాత ముఖాల్లో చిరునవ్వు చూడాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక పింఛన్‌ను రూ.4వేలకు పెంచారని డోన్ ఎమ్మెల్యే కోట్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బూరగుల, కౌలుపల్లి, నేరేడుచెర్ల, రాచెర్ల, సీతమ్మతండా గ్రామాల్లో ఆయన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సాధికారసమితి కన్వీనర్ వై నాగేశ్వరరావుయాదవ్, ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో సాయిమనోహర్, తహసీల్దారు ప్రతాప్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఫ్రాన్సిస్, విష్ణువర్ధన్‌రెడ్డి, గంగరాజు, చిన్నిక్రిష్ణ పాల్గొన్నారు.

● మండలంలో ప్రతి గ్రామంలో పింఛన్ దారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్యాపిలి, చంద్రపల్లి, అలేబాదు, కలచట్ల, జలదుర్గం, గార్లదిన్నె, వెంగళాంపల్లి తదితర గ్రామాల్లో అవ్వ, తాతలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అధికారులు, టీడీపీ నాయకులు ఇళ్ల దగ్గరకు వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వై లక్ష్మీనారాయణయాదవ్, అలేబాదు పరమేష్, గండికోట రామసుబ్బయ్య, టి శ్రీనివాసలు, చల్లా వీరాంజినేయులు, రామ్మోహన్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు రూ.7వేలు, దివ్యాంగులకు రూ.6వేలు చొప్పున సోమవారం పంపిణీ చేశారు. బేతంచెర్ల పట్టణంలో రిజిస్టర్ కార్యాలయం సమీపంలో వార్డు కౌన్సిలర్ పోలూరు ఆదిలక్ష్మి, నగర కమిషనర్ రమేష్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, ఆయా వార్డులలో పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, టీడీపీ నాయకులు బుగ్గన ప్రభాకర్ రెడ్డిలు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే కోట్ల ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు.

● రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆర్.కొత్తపల్లి, బుక్కాపురం, అంబాపురం గ్రామాల్లో పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఎల్లనాగయ్య, గ్రామ సర్పంచ్ శ్రీనివాసు యాదవ్, మాజీ ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, బుగ్గన ప్రసన్నలక్ష్మి, తిరుమలేష్ చౌదరి, ఉన్నం చంద్రశేఖర్, సుధాకర్, మునీశ్వరరెడ్డి, సర్పంచ్ నాగరాజు, లక్ష్మన్న, అంబాపురం నాయకుడు లక్ష్మీకాంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: మండలంలోని అన్ని గ్రామాల్లో పింఛన్‌ల పంపిణీ వేగంగా సాగింది. సోమవారం ఉదయం 6 గంటలకే సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఉయ్యాలవాడలో మండల టీడీపీ అధ్యక్షుడు బోరెడ్డి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు పింఛన్లు పంపిణీ చేశారు. పడిగెపాడు గ్రామంలో టీడీపీ కన్వీనర్ కూడాల నారాయణరెడ్డి వృద్ధులు, వితంతువులతో కలిసి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌ల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఇంజేడు గ్రామంలో మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అల్లూరులో బోరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మాయలూరులో కొర్రపాటి నారాయణరెడి, రూపనగుడిలో కర్నాటి మహేశ్వరరెడ్డి, సుద్దమల్లలో పల్లె బాబుల్‌రెడ్డిలు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

రుద్రవరం: రుద్రవరం మండలంలో గ్రామ గ్రామాన పండుగలా పింఛన్ల పంపిణీ సోమవారం జరిగింది. పెద్దకంబలూరు గ్రామంలో టీడీపీ నాయకుడు ఎర్రం ప్రతాప్‌రెడ్డి, పోలా గురుమూర్తి, నంద్యాలపార్లమెంటు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజారావు, చంద్రశేఖర్ కోటకొండలో సత్యంరాజు, యల్లావత్తులలో సర్పంచ్ చంద్రమోహన్, శ్రీరంగాపురంలో సర్పంచ్ సుభద్ర, కొత్తూరులో బాలరాజు, ఆలమూరులో నారాయణ, బ్రహ్మయ్య, వేణుగోపాల్ మందలూరులో భాస్కర్‌రెడ్డి ఇంకా పలు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ పండుగలా కొనసాగింది.

● రుద్రవరం మండలంలోని చిత్తరేణిపల్లె గ్రా మంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. క్షీరాభిషేకంలో వృద్ధులు వితంతవులు దివ్యాంగులు పాల్గొన్నారు.

చాగలమర్రి: మండలంలోని 17 సచివాలయాల పరిధిలోని 19 గ్రామ పంచాయతీల్లో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం పండుగ వాతావరణంగా కొనసాగింది. మల్లేవేముల గ్రామంలో మాజీ జెడ్పీటీసీ నాగమ్మ, టీడీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, పుల్లయ్య, చిన్నవంగలిలో ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, టీడీపీ నాయకులు నరేంద్ర, సంజీవ, నర్సిరెడ్డి, చాగలమర్రిలో తహసీల్దార్ రమణమ్మ, టీడీపీ నాయకులు సల్లా నాగరాజు, గుత్తి నరసింహులు, జెట్టి నాగరాజు, అనిఫ్, ఆయా బూత్ ఇన్‌చార్జిలు కలిసి పింఛన్‌లను పంపిణీ చేశారు. ముత్యాలపాడులో రమణారెడ్డి, బ్రహ్మం, తోడెండ్లపల్లెలో శ్రీనివాసరెడ్డి, రమణ, శెట్టివీడులో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పెద్దవంగలిలో టీడీపీ నాయకుడు ఓబయ్య, గొడిగనూరులో టీడీపీ నాయకులు శేఖర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బ్రాహ్మణపల్లెలో సర్పంచ్ మేట్ల మహేశ్వరి, శ్రీనివాసరెడ్డి, కిట్టు, బాబయ్య, చిన్నబోదనంలో రమణారెడ్డి, శజ్జారెడ్డి, పెద్దబోదనంలో ఇన్నారెడ్డి, చింతలచెరువులో నారాయణరెడ్డి, నర్సిరెడ్డి, రామనరసింహారెడ్డితో పాటు కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్‌లను అందజేశారు. పింఛన్‌దారులకు స్వీట్లు, అల్పాహారం అందజేశారు.

దొర్నిపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో 95 శాతం పింఛన్‌లు పంపిణీ చేయడం జరిగిందని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు సోమవారం తెలిపారు. మండలంలో 3,743 పింఛన్‌లకు రూ.2.51 కోట్లు మంజూరైందని అన్నారు. డబ్ల్యూకొత్తపల్లె గ్రామంలో మాజీ మండల అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి, చాకరాజువేముల గ్రామంలో టీడీపీ నాయకుడు మల్లేశ్వరచౌదరి, భాగ్యనగరంలో మండల సెక్రెటరీ కొత్తపల్లి సురేంద్ర, రమేషనాయుడు, దొర్నిపాడులో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు సిద్ధి సత్యం, రామచంద్రాపురంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు బబ్బూరి వెంకటస్వామి, దయానందరావు, కొండాపురంలో అమరసింహారెడ్డి, గుండుపాపలలో కాశీ విశ్వనాథ్‌రెడ్డి, క్రిష్టిపాడులో వెంకట్రామిరెడ్డి, బుర్రారెడ్డిపల్లెలో సర్పంచ్ గుండ్రాతి రాజ్యలక్ష్మి, ఆయా గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, అధికారులు, సర్పంచ్‌లు పింఛన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రమేషబాబు, గుండ్రాతి వెంకటసుబ్బయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

● రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టీడీపీ మండల సెక్రెటరీ కొత్తపల్లి సురేంద్ర, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రమేష్‌నాయుడు అన్నారు. సోమవారం భాగ్యనగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి నాయకులు, పింఛన్‌దారులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కోయ పుల్లయ్యనాయుడు, హర్షవర్ధన్, టీడీపీ నాయకులు, పింఛన్‌దారులు ఉన్నారు.

● మండలంలో సోమవారం పింఛన్‌ల పంపిణీ పండుగలా జరిగింది. సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దొర్నిపాడు గ్రామంలో పింఛన్‌ల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిద్ధి సత్యం, శ్రీనివాసులు, తెలుగు యువత అధికార ప్రతినిధి తాళ్లూరి రమేష్‌నాయుడు, మాజీ సర్పంచ్ చలుంగారి తులశమ్మ, అంకన్నయాదవ్, పాదం శ్రీనివాసులు, పగడాల రమేష్‌బాబు, దూతిదర్, డీలర్ మునయ్య పాల్గొన్నారు.

అవుకు: రామాపురంలో టీడీపీ సీనియర్ నాయకులు ఐవీ పక్కీరరెడ్డి, అవుకులో టీపీపీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయభాస్కర్‌రెడ్డి, బత్తిని మద్దిలేటిగౌడు, వెంకటరమణనాయక్, దంతెల రమణ, తిక్కన్న, కునుకుంట్లలో గూడాల ప్రతాప్‌రెడ్డి, మురళీధరరెడ్డి, సంగపట్నంలో ఉగ్రసేనారెడ్డి, కాశీపురంలో మొట్ల రామిరెడ్డి, చనుగొండ్లలో మోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల్లో టీడీపీ నాయకులు పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. మహిళలు సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమాన్ని ఎంపీడీవో మల్‌రెడ్డి, ఏవో వెంకటేశ్వర్లు, పంచాయతీ ఈవో అశ్వనీకుమార్ పర్యవేక్షించారు.

కొలిమిగుండ్లరూరల్: మండలంలోని గోర్విమానుపల్లె గ్రామంలో తహసీల్దారు సునీతాభాయి, మండల టీడీపీ అధ్యక్షుడు మూలే రామేశ్వర్‌రెడ్డి, పులి ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పింఛన్ పంపిణీ చేపట్టారు. అంకిరెడ్డిపల్లె గ్రామంలో నంద్యాల రామేశ్వరరెడ్డి, రవిప్రకాశ్‌రెడ్డి, జయరామిరెడ్డి, కల్వటాలలో కామినిసోదరుల ఆధ్వర్యంలో, పెట్నికోటలో తెలుగు యువత అధ్యక్షుడు హుసేన్‌రెడ్డి, కొలిమిగుండ్లలో ఉలవల నరసింహుడు, గూడూరు బ్రదర్స్, ఎమ్మార్పీఎస్ నాయకులు, రాజనేని బ్రదర్స్, జనసేన నాయకులు నాగేశ్వరరెడ్డి తదిరతరులు పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. నందిపాడులో మాధవరెడ్డి, నాగేశ్వరరెడ్డి, తిమ్మనాయినిపేటలో గోపాల్, గిరి, చింతలాయపల్లెలో అంబటి జయలక్ష్మిరెడ్డి, అంబటి వివేకానందరెడ్డి, కమ్మవారిపల్లెలో రామదాస్,వెంకటేశ్వరరావు, కోటపాడులో మూలె శివారెడ్డి బ్రదర్స్, శివరామిరెడ్డితో పాటు ఆయా గ్రామాల్లో నాయకులు, సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారులకు ఇంటి వద్ద పంఛన్ పంపిణీ చేపట్టారు.

బనగానపల్లె: మండలంలోని మీరాపురం, యాగంటిపల్లె, పాతపాడు, పసుపుల, యనకండ్ల, ఎర్రగుడి, వెంకటాపురం, నందవరం, నందివర్గం, రామతీర్థం, చెర్వుపల్లె, ఇల్లూరుకొత్తపేట, మిట్టపల్లె, కైప, అప్పలాపురం, టంగుటూరు తదితర గ్రామాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. మీరాపురంలో టీడీపీ నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఆర్‌సి నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, గుర్రెడ్డి, బసవయ్య, గోపీనాథ్, బండి శివారెడ్డి, భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, గూడుబాషా, దాదాబాషా పాల్గొన్నారు. పింఛన్‌దారులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే సర్పంచ్‌లు మహేశ్వరరెడ్డి, తులసిరెడ్డి, దొనపాటి వరలక్ష్మి, భాస్కర్‌రెడ్డి, అంబాల రామకృష్ణారెడ్డి, గుండం మల్లికార్జునరెడ్డి, వల్లెపుశంకర్, కృష్ణానాయక్, రామతీర్థం మద్దిలేటి, బొబ్బలగోపాల్ రెడ్డి, మదన్‌భూపాల్‌రెడ్డి, పీవీ.కుమార్‌రెడ్డి, ఉమామహేశ్వరరావు, నడిపి భూషన్న, బాలనాయుడు, షేక్షావలి నాయకులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: వృద్ధులకు ఎన్టీఆర్‌భరోసా పింఛను ఒక వరమని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గడ్డం రామక్రిష్ణరెడ్డి, కోవెలకుంట్ల మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గడ్డం నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోవెలకుంట్లలోని సంతపేటలో పింఛన్లను పంపిణీ చేశారు. కోవెలకుంట్ల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గువ్వలసుబ్బారెడ్డి, డాక్టర్ పేరా శ్రీధర్‌రెడ్డి, కలుగొట్ల అర్జున్‌రెడ్డి, అమడాల మద్దిలేటి, ధనుంజయుడు, బిజినవేముల హుసేనయ్య, వల్లపాడు సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి, అమడాలలో శ్రీరుచి హోటల్ మద్దిలేటిలు కోవెలకుంట్లలో పెనుగొండ శేఖర్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పింఛను పంపిణీ చేపట్టారు.

శిరివెళ్ల: రాష్ట్రంలోని లబ్ధిదారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ, టీడీపీ మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోయలకుంట్ల గ్రామంలో ఇంటింటికి వెళ్లి అధికారులతో కలిసి అవ్వా తాతలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన సోమవారం పంపిణీ చేశారు. శిరివెళ్ల, యర్రగుంట్ల, గోవిందపల్లె తదితర అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడంతో పాటు సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప, సూరా రామ, బీసీ ఖాజా హుసేన్, ఫిదా హుసేన్, శ్రీనివాసులు, శ్రీకాంత్, వెంకట సుబ్బయ్య, నవీన్, రవి, జయరామిరెడ్డి, లక్ష్మిరెడ్డి, పుల్లారెడ్డి, ప్రసాద్, మోహన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నరేంద్ర, రాంపుల్లయ్య, శేషఓబుళరెడ్డి, జయసింహారెడ్డి, భాస్కర్, బాలజోజి తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: సీఎం చంద్రబాబునాయుడు మాట నిలుపుకున్నారని ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డలోని కలసపాడు వీధిలో నివాసం ఉంటున్న ఓబులేసు కుమారుడు, మానసిక వికలాంగుడు తనుషా(8)కు రూ.15వేలు పింఛన్‌ను ఎమ్మెల్యే అఖిలప్రియ అందించారు.

సంజామల : మండలంలో పింఛన్ల పంపిణీ జరిగింది. రామిరెడ్డి పల్లె సర్పంచ్ వీరప్రతాప్ రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు యంచాల తులసీ రెడ్డి, ఆధ్వర్యంలో గ్రామంలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సంజామల మండల టీడీపీ ఉపాధ్యక్షులు మల్కిం ఉశేన్ ,మద్దిలేటి, రవి ఆధ్వర్యంలో పింఛన్లు ఇళ్ల వద్దనే అందజేశారు. కమలపురిలో సర్పంచ్ విజయ లక్ష్మి, నట్ల కొత్తూరులో మోహన్ రెడ్డి, ముదిగేడులో రాజగోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, నియోజక వర్గ మైనార్టీ అధ్యక్షుడు పసుపల మహమ్మద్, ముక్కమళ్ళ చంద్రశేఖర్ రెడ్డి, ఆల్వ కొండలో నందిరెడ్డి, విష్ణుశేఖర్ రెడ్డి, భాషా ఆకుమళ్ళలో రామగోవింద్ రెడ్డి, పుల్లా రెడ్డి ,తిమ్మయ్య, యూనిష్‌రెడ్డిపల్లెలో మాయలూరు పెద్ద సుబ్బారెడ్డి, పేరుసోముల సురేష్ రెడ్డి ,శ్రీనివాసులు, శీల వెంకటేశ్వర్లు, మాటల చంద్రశేఖర్ రావు, గిద్దలూరు బత్తుల ప్రతాప్ రెడ్డి, మిక్కినేని పల్లె సుదర్శన్‌రెడ్డి, లింగందిన్నె బండి ప్రతాప్ రెడ్డి, కానాల కేశవ రెడ్డి బ్రదర్స్ అక్కంపల్లె గూర్కు రామ సుబ్బారెడ్డి, నొస్సంలో గాధం శెట్టి రమణయ్య, వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నాయకులు సచివాలయ సిబ్బంది కలిసి లబ్ధిదారుల ఇళ్ళ వద్దకు చేరుకొని పింఛన్ల అందజేశారు.


బనగానపల్లెలో సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి


పింఛన్ నగదును అందజేస్తున్న మంత్రి బీసీ


ప్యాపిలి: బూరుగులలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల, నాగేశ్వరరావుయాదవ్


డోన్ పట్టణంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ధర్మవరం సుబ్బారెడ్డి


డోన్‌లో వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న టీఈ కేశన్నగౌడు


కమలాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి


దొర్నిపాడులో వికలాంగులకు పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


చాగలమర్రిలో...


చాగలమర్రి: మల్లేవేములలో పింఛన్ పంపిణీ చేస్తున్న అధికారులు, టీడీపీ నాయకులు


కొలిమిగుండ్లలో ...


ఉయ్యాలవాడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు


రుద్రవరం మండలం పెద్దకంబలూరులో పింఛను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు ఎర్రం ప్రతాపరెడ్డి


బేతంచెర్లలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీడీపీ వార్డు కౌన్సిలర్ ఆదిలక్ష్మి కమిషనర్ రమేష్‌బాబు


శిరివెళ్ల: బోయలకుంట్లలో పింఛన్లు అందజేస్తున్న టీడీపీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి


సంజామల: రామిరెడ్డి పల్లెలో పింఛన్ అందజేస్తున్న టీడీపీ నాయకులు


డోన్‌రూరల్: ఆవులదొడ్డి గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న జనసేన నాయకుడు ఆలా మోహన్ రెడ్డి


బనగానపల్లె: చిన్నరాజుపాలెం తాండలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు


చాకరాజువేములలో పింఛన్ పంపిణీ చేస్తున్న మండల టీడీపీ నాయకుడు మల్లేశ్వరచౌదరి


కోవెలకుంట్లలో పింఛను పంపిణీ చేస్తున్న రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గడ్డం రామక్రిష్ణరెడ్డి తదితరులు

వైద్యశాలను వంద పడకలుగా మారుస్తా: ఎమ్మెల్యే

ఆళ్లగడ్డ, జూలై 1: ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలను వంద పడకల వైద్యశాలగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో అతిసారా, డెంగ్యూ వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అఖిలప్రియ పాల్గొన్నారు. ఎమ్మెల్యేను వైద్యశాలలోని ప్రభుత్వ వైద్యులు శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యశాలను 30 పడకల నుంచి 50 పడకలుగా మార్చామని, తిరిగి 100 పడకల వైద్యశాలగా మార్చేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి తెస్తానని చెప్పారు. అనంతరం వైద్య సిబ్బంది నిర్వహించిన డెంగ్యూ వ్యాధి నివారణ మాసోత్సవర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుజాత, దస్తగిరిరెడ్డి, వైద్యులు, కౌన్సిలర్ హుసేన్‌బాషా, చింతకుంట ఇంజేటి నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ సత్యం పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ

లక్ష్మి, హెచ్‌ఈ వెంకటమ్మ, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో వైద్యులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో అతిసార పక్షోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గౌస్ లాజం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అతిసార పట్ల అప్రమత్తంగా ఉండాలి

చాగలమర్రి, జూలై 1: అతిసార వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు అంజలి సూచించారు. సోమవారం చాగలమర్రి బాలికోన్నత పాఠశాలలో అతిసార వ్యాధి పక్షోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. అతిసార వ్యాధి లక్షణాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయ

బనగానపల్లె : డయేరియా వ్యాధి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని టంగుటూరు మెడికల్ అధికారి డాక్టర్ శివశంకరుడు అన్నారు. సోమవారం మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని బనగానపల్లె పట్టణంలోని మోడల్‌స్కూల్‌లో స్టాప్ డయేరియాల్ కేర్ క్యాంపియన్ నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు. వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, సూపర్‌వైర్ అయ్యమ్మ, సరస్వతి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

పింఛన్ల పంపిణీని ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె , జూలై 1 : సీఎం చంద్రబాబు నాయుడుకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం జూలై 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ రూ.7వేలు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని రోడ్లు, భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి బీసీ ప్రారంభించారు. ఉదయం 6 గంటలకే తెలుగుపేటకు చేరుకొని పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులతో కలసి చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బీసీమాట్లాడుతూ పింఛన్ల పంపిణీ ఏపీ చరిత్రలో చారిత్రాత్మకమని అన్నారు. ఎన్‌డీఏ కూటమి ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం గత మూడు నెలలకు సంబంధించి రూ.3వేలు, కొత్తగా ప్రకటించిన రూ. 4వేల పింఛన్లతో కలసి రూ.7వేలు పింఛదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. వికలాంగులకు పింఛన్ రూ.3వేల నుంచి రూ.6వేలకు పెంచామని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తానని చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. రోడ్లు, భవనాల శాఖకు సంబంధించి రూ.500 కోట్లకు లెక్కలు కూడా లేవని, వాటిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కిట్టన్న, ఎంపీడీవో నాగరాజు, పంచాయతీ ఈవో హరిప్రసాద్, సెక్రటరీలు, టీడీపీ నాయకులు బురానుద్దీన్, కాశీంబాబు, రాయలసీమ సలాం, నియాజ్, ఇస్మాయిల్ ఖాన్, రామాంజి, టీఎన్‌ఆర్‌రెడ్డి, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.


పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

చికిత్స పొందుతూ ఇద్దరు వ్యక్తులు మృతి

శిరివెళ్ల, జూలై 1 : నల్లమల అటవీ ప్రాంతంలో లారీ ఢీకొట్టిన ఘటనలో గాయపడి చికిత్సపొందుతున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారిలోని పచ్చర్ల సమీపంలోని పాత వంతెన వద్ద జూన్ 27న నంద్యాల వైపు వస్తున్న లారీ రహదారిపై నడిచి వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టి లోయలో పడింది. ఈ ప్రమాదంలో మొత్తం ఐదుగురు వ్యక్తులు గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం కర్నూలు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న రాజస్థాన్ రాష్ట్రం ప్రతాప్‌ఘర్ జిల్లా నాల్పడు గ్రామానికి చెందిన నారాయణ లాల్(22) ఆదివారం రాత్రి మృతి చెందాడు. అలాగే సిర్పూర్ గ్రామానికి చెందిన జీవన్‌లాల్(42) సోమవారం తెల్లవారుజామున కోలుకోలేక మృతి చెందాడు. బాధితుడు సంజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గకు చెందిన లారీ డ్రైవర్ లక్ష్మణపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెల్లడించారు.

వ్యక్తి మృతి

కొలిమిగుండ్లరూరల్ , జూలై 1 : కొలిమిగుండ్ల మండలంలోని నాయిని పల్లె సమీపంలోని కదిరికుంట వద్ద గతవారం రోజుల క్రితం గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. పెట్నికోట గ్రామానికి చెందిన దూదేకుల దస్తగిరి (40) పని నిమిత్తం రామ్‌కో సిమెంట్ పరిశ్రమకు మోటర్ సైకిల్‌పై వెళ్తూ అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలైన అతనిని బంధువులు అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.